teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 318 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 5 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

### జీవో నెం.29ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల కొట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్ అయింది. జీవో నెం.29ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్ట్ కొట్టివేసింది. దీంతో ఈ నియామకాలపై గల న్యాయపరమైన చిక్కులన్నీ తొలగిపోయాయి. మొత్తం 563 గ్రూప్ 1 పోస్టులపై 2024

మిగతా 2 లో









02

# బయటి వ్యక్తులపై నిషేధం..

## కంచె గచ్చిబౌలి భూములపై పోలీస్ శాఖ ఆదేశాలు

- ఈ భూముల వద్దకు ఎవరూ రావొద్దని సూచనలు
- ఆంక్షలు అతిక్రమించి ప్రవేశిస్తే కఠిన చర్యలు
- ఈ మేరకుపోలీస్ శాఖ హెచ్చరికలు జారీ

హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్) : కంచె గచ్చిబౌలి భూములపై పోలీస్ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఈ భూముల వద్దకు ఎవరూ రావొద్దని సూచనలు చేసింది. బయటి వ్యక్తులపై నిషేధం విధించింది. ఎట్టి పరిస్థితుల్లో కూడా సంబంధం లేని వ్యక్తులను ఆ భూముల్లోకి ఎంటర్ కానివ్వొద్దని స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఆంక్షలు అతిక్రమించి ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# ఆసక్తిగా హైదరాబాద్ స్థానిక కోటా ఎమ్మెల్సీ ఎన్నిక

- ముగిసిన నామినేషన్ ప్రక్రియ
- బీజేపీ, ఎంఐఎం అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరం


02

## విద్యా వ్యవస్థ కోసం పాలసీ రూపొందించాలి

### అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చు అయిన వెనకాడమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ, విద్యా కమిషన్‌పై కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, కేకే, విశ్రాంత ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు. పాఠశాల విద్యలో లోపాలు, తీసుకురావాల్సిన సంస్కరణలపై ప్రధానంగా చర్చించారు. పలు దేశాలు,



## న్యాయవాది దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు సర్కార్‌కి నోటీసులు

రికార్డులను 3 వారాల్లో అందజేయాలని ఆదేశాలు



.. వివరాలు 2లో




## ఏపీ ప్రాజెక్టులపై సుప్రీం తలుపు తట్టనున్న రాష్ట్ర సర్కార్

లిఫ్ట్ ఇరిగేషన్, బనకచర్ల ప్రాజెక్టుపై సుప్రీంకోర్ట్‌కు వెళ్లనున్నాం

నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): ఏపీ ప్రభుత్వం కృష్ణా, గోదావరి నదులపై నిర్మిస్తున్న ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్టు

మిగతా 2 లో

## శ్రీరామనవమి తర్వాత ప్రజలకు మరో శుభవార్త

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి మంత్రి కీలక అప్డేట్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలు రానున్న శ్రీరామనవమి తర్వాత మరో శుభవార్త వింటారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లోని అతి ముఖ్యమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి మంత్రి కీలక అప్డేట్ వెలువరించారు. శ్రీరామనవమి తరువాత నుంచి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడించారు. రైతులకు అన్ని విధాలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని, ఇందిరమ్మ పాలనలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని

మిగతా 2 లో



## ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని పట్టించుకోవడం లేదు

రాహుల్ గాంధీకి ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): హెచ్సీయూ భూవివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న పనుల గురించి తనకు చాలా ఆందోళనగా

మిగతా 2 లో

## స్థోమతకు మించి హామీలు..

- అమలు కోసం భూములు అమ్మకాలా..?
- ఇదేం ప్రజా ప్రభుత్వ పాలనా
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



.. వివరాలు 2లో



## మైనర్లు కారు నడుపుతూ పట్టుబడితే రిజిస్ట్రేషన్ రద్దు

- మైనర్ల డ్రైవింగ్ అంశంలో స్ట్రిక్ట్ రూల్స్
- అమల్లోకి రానున్నట్లు ప్రకటించిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): ఈరోజుల్లో కార్ డ్రైవింగ్ రానోళ్లను వేళ్ళ మీద లెక్క పెట్టొచ్చు. స్కూల్ పిల్లలు మొదలుకొని సీనియర్ సిటిజన్స్ వరకు అలవోకగా కార్లు డ్రైవ్ చేసేస్తున్నారు. ఇక సిటీల్లో సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిన్నపిల్లలు కూడా యథేచ్ఛగా కార్లేసుకొని రోడ్డెక్కుతున్నారు. ఏటా జరిగే యాక్సిడెంట్లలో డ్రంక్ అండ్ డ్రైవ్

మిగతా 2 లో

## విజయ డెయిరీ సంచలన నిర్ణయం

### గేదె, ఆవు పాల ధరలను సవరించినట్లు ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పాడి పరిశ్రామాభివృద్ధి సమాఖ్య (విజయ డెయిరీ) సంచలన నిర్ణయం తీసుకుంది. గేదె, ఆవు పాల ధరలను సవరించినట్లు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజూ వేల మంది పాడి రైతుల నుంచి లక్షల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తోంది. మారిన కాలానికి అనుగుణంగా ధరల్లో మార్పులు చేయాలని భావించింది. దీంతో పాల ధర మార్పునకు సిద్ధం అయ్యింది. ఈ మేరకు గేదె పాల ధర పెంచగా ఆవు పాల ధరను

మిగతా 2 లో




## రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్

- e-KYC ప్రక్రియ గడువు మరోసారి పొడిగింపు
- ఈ ఏడాది ఏప్రిల్ 30 వరకు పొడిగించినట్లు ప్రకటన

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం e-KYC ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా

మిగతా 2 లో

## ప్రభుత్వ ఆసుపత్రులలో నమ్మకమైన వైద్యం అందించాలి

### డాక్టర్ లకు మంత్రి సీతక్క సూచనలు



ములుగు, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు డాక్టర్లపై నమ్మకం కలిగేలా వైద్యం అందించాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో

మిగతా 2 లో

# బయటి వ్యక్తులపై నిషేధం

హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): కంచె గచ్చిబౌలి భూములపై పోలీస్ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఈ భూముల వద్దకు ఎవరూ రావొద్దని సూచనలు చేసింది. బయటి వ్యక్తులపై నిషేధం విధించింది. ఎట్టి పరిస్థితుల్లో కూడా సంబంధం లేని వ్యక్తులను ఆ భూముల్లోకి ఎంటర్ కానివ్వొద్దని స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఆంక్షలు అతిక్రమించి ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి రెవెన్యూ సర్వే నం.25లో గల 400 ఎకరాల భూమిపై ప్రస్తుతం రాద్ధాంతం నడుస్తోన్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అక్కడ కొనసాగుతున్న పనులు తక్షణమే ఆపేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టే ముందు సీఈసీ అనుమతి తీసుకోవాలని సూచించింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది.






## విద్యా వ్యవస్థ కోసం పాలసీ రూపొందించాలి



మొదటి పేజీ తరువాయి

పలు రాష్ట్రాల్లోని విద్యా విధానాలను ఈ సందర్భంగా విద్యా కమిషన్ ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. పరీక్షల విధానం, విద్యా ప్రమాణాల పెంపుపై జయప్రకాష్ నారాయణ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ రూపొందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యంగా పాలసీ ఉండాలని అధికారులకు సూచించారు. మంచి పాలసీ రూపకల్పన కోసం ఎంత ఖర్చు అయినా వెనకాడబోమని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులపై వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేలా సమగ్ర విధానం పత్రం రూపొందించాలని పేర్కొన్నారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలంగా ఉంటుందని అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణిస్తారన్నారు.

## విజయ డెయిరీ సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ వెన్న శాతం 7 ఉన్న గేదె పాలు లీటరుకు రూ.56 చెల్లించగా తాజాగా దాన్ని రూ.59.50కి పెంచింది. అలాగే 10 శాతం వెన్న ఉన్న గేదె పాల ధర లీటర్‌కు రూ.80 నుంచి రూ.84.60కి పెంచింది. మరోవైపు 3 శాతం వెన్న ఉన్న ఆవు పాల ధర ఇప్పటివరకూ రూ.40 ఉండగా తాజాగా రూ.36.50కు తగ్గించింది. ధరల సవరణ ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు విజయ డెయిరీ వెల్లడించింది. అయితే ధరల మార్పుతో గేదె పాలు విక్రయించే రైతులకు లబ్ధి చేకూరినప్పటికీ, ఆవు పాలు అమ్మే అన్నదాతలకు మాత్రం కొంత నష్టం కలిగే అవకాశం ఉంది. దీంతో ఆవు పాలు విక్రయించే వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

## రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు %వ-ళ్జ% పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. %వ-ళ్జ% పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. %వ-ళ్జ% ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది.

మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విధితమే.

## గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి




ఫిబ్రవరిలో టీజీపీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వగా జూన్, 2024లో ప్రిలిమినరీ పరీక్ష అక్టోబర్లో మెయిన్స్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలు 2024, మార్చి 10న ప్రకటించగా మార్చి 30న జనరల్ ర్యాంక్స్ ప్రకటించారు. అయితే ఈ నోటిఫికేషన్లో జీవో నెం.29 ద్వారా తమకు అన్యాయం జరుగుతోందని కొంతమంది అభ్యర్థులు కోర్టుకు ఎక్కగా సుప్రీంకోర్ట్ శుక్రవారం వారి పిటిషన్ ను తోసిపుచ్చింది. దీంతో ఈ నియామకాల భర్తీకి ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి సిద్ధమవనుంది కమిషన్.

## ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని పట్టించుకోవడం లేదు

మొదటి పేజీ తరువాయి



ఉందని, మీరు చెప్పే సూత్రాలకు వారంతా విరుద్ధంగా పని చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మీరు రాజ్యాంగాన్ని కాపాడాలని చెబుతారు, కానీ ఇక్కడ మీ పార్టీ ముఖ్యమంత్రి దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల హామీల్లో, పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా చేస్తామని మీరు చెప్పారు కానీ, తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి 10 మంది ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి తమ పార్టీలోకి తీసుకున్నారన్నారు. ఈ విషయంలో సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు గురించి తప్పుడు వ్యాఖ్యలు చేయడంతో కోర్టు కూడా ఆయన్ని తప్పు పట్టిందని గుర్తు చేశారు. మీరు బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడాన్ని వ్యతిరేకిస్తారని, కానీ ఇక్కడేమో పేదల ఇళ్లను హైడ్రా, మూసీ నది పేరుతో కూల్చేస్తున్నారని, హెచ్సీయూలో 100 ఎకరాల చెట్లను నాశనం చేశారన్నారు. ఎన్నో వన్యప్రాణులకు, నెమళ్లు, ఇతర పక్షుల ఇళ్లు లేకుండా పోయాయని తెలిపారు. హెచ్సీయూలో విద్యార్థులు, ప్రొఫెసర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేస్తే అందరూ ఈ చర్యను తీవ్రంగా తప్పు పడితే కానీ మీ పార్టీ మాత్రమే మౌనంగా ఉందన్నారు. రోహిత్ వేముల మరణం తర్వాత మీరు హెచ్సీయూకి వచ్చి విద్యార్థులకు అండగా ఉంటానని చెప్పారు. కానీ ఇప్పుడు పోలీసు దాడి జరిగినప్పుడు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆపమని చెప్పే వరకు ఈ దాడులు ఆగలేదని, హెచ్సీయూ విద్యార్థులు, తెలంగాణ ప్రజల తరపున మీరు ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని లేఖలో డిమాండ్ చేశారు.

మీరు అదానీ గ్రూప్‌ను వ్యతిరేకిస్తారు, కానీ ఇక్కడ మీ ముఖ్యమంత్రి వాళ్లను తెలంగాణకు ఆహ్వానిస్తున్నారని, నల్గొండలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం గ్రామాల భూమిని బలవంతంగా తీసుకుంటున్నారని, లగచర్లలో ఆదివాసీ రైతులపై పోలీసులు దాడి చేశారని ఏ సందర్భంలో కూడా మీరు ఎందుకు పట్టించుకోలేదన్నారు. మీరు మోడీని వ్యతిరేకిస్తారు, కానీ మీ ముఖ్యమంత్రి ఆయన్ని "బడే భాయ్" అంటున్నారని ఈ పనులన్నీ మీ సమ్మతితో జరుగుతున్నాయా, లేక మీరు మౌనంగా ఉంటున్నారా? తెలంగాణ ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. మీరు ఈ సమస్యలను సీరియస్‌గా తీసుకుని, మీ ముఖ్యమంత్రికి సరైన దారి చూపాలని కోరుతున్నట్టు హరీష్ రావు తన లేఖలో పేర్కొన్నారు.

## ఏపీ ప్రాజెక్టులపై "సుప్రీం" తలుపు తట్టనున్న రాష్ట్ర సర్కార్

మొదటి పేజీ తరువాయి



సమాచారం. ఏపీ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టు తలుపు తట్టనుంది. కృష్ణా నదిపై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సుప్రీంకోర్ట్ కు వెళ్లనున్నామని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్టాండింగ్ కమిటీ, ఏజీతో చర్చలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏపీ పలు ప్రాజెక్టులు నిర్మిస్తుందని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటిని కూడా ఏపీ అక్రమంగా వాడుకుంటుందని, ఇకపై ఈ వ్యవహారాన్ని కోర్టులో తేల్చుకునేందుకు తాము సిద్ధం అవుతున్నట్టు మంత్రి వెల్లడించారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటా కోసం మరో పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి నది నీటితో నిర్మించ తలపెట్టిన బనకచర్ల ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం వద్ద 200 టీఎంసీల గోదావరి నీటిని బొల్లపల్లి రిజర్వాయర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు మళ్లించనున్నారని ఆయన వెల్లడించారు. తద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసేందుకు ఏపీ ప్రభుత్వం రూట్ మ్యాప్ రూపొందించిందని చెప్పారు. 1980లో జీడబ్ల్యూడీటీ ట్రిబ్యునల్ ఉత్తర్వులు, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టాలను అక్కడి ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర జల వనరుల సంఘం, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ, ఎపెక్స్ కౌన్సిల్ నుంచి అనుమతులు పొందకుండానే వారు ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 46(2),46(3) ఆధారంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసమై కేంద్రం నుండి నిధులు పొందేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నది జలాశయాలతో ఏపీ ప్రభుత్వం రూపొందించిన రాయలసీమ ఎత్తిపోతల పథకంపై అభ్యంతరం తెలిపిన విషయాన్ని వెల్లడించారు. ఇందుకు స్పందించిన కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖలకు చెందిన నిపుణుల కమిటీ ఫిబ్రవరి నెలలో రాయలసీమ ప్రాజెక్టును ముందున్న స్థితికి తీసుకురావాలని ఆదేశించిందని ఆయన వివరించారు. పర్యావరణ నిబంధనలను ఏపీ ఉల్లంఘిస్తున్నదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంతోపాటు జాతీయ హరిత ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు, సంబంధిత మంత్రిత్వ శాఖలు చేసిన విజ్ఞప్తుల ఫలితమే ఆ ప్రాజెక్టును పూర్వ స్థితిలో ఉంచాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇంత జరిగినా ఏపీ ప్రభుత్వం పరోక్ష మార్గాల ద్వారా ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈ పరిణామాలను చూస్తూ ఊరుకోబోదని అన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న ఇబ్బందులను సుప్రీంకోర్టు ముందు ఉంచడంతోపాటు ఏపీ ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘనపై వాదనలు వినిపించి అక్రమ నీటి తరలింపును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. రాయలసీమకు గోదావరి వరద నీటిని మళ్లిస్తే భద్రాచలం వంటి ప్రాశస్త్యం కలిగిన దేవాలయం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. పదేళ్ళుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చూపించిన ఉదాసీనతతోని ఏపీ ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడిందన్నారు. అక్రమంగా నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుంటు పోతుంటే బీఆర్ఎస్ చోద్యంలా చూసింది మినహా అడ్డుకోలేక పోయిందని ఆరోపించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రాజెక్టుల పూడికతీత పనులకు త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. చెరువులు, రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం పెంచేందుకు పూడిక తీత పనులు చేపట్టామన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో నమ్మకమైన వైద్యం అందించాలి

మొదటి పేజీ తరువాయి



పనిచేస్తున్న కలెక్టర్ దివాకర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్య నిపుణులు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బందితో మంత్రి సీతక్క అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్యంపై పీహెచ్సీల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్లుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు ప్రేమ, ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్లతో సమానమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తే రోగులు ప్రైవేట్ అస్పత్రులను ఆశ్రయించరని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఆసక్తిగా హైదరాబాద్ స్థానిక కోటా ఎమ్మెల్సీ ఎన్నిక



హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది. రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతున్న ఈ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. బీజేపీ, ఎంఐఎం ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నాయి. బీజేపీ తరపున ఎన్.గౌతమ్‌రావు, ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ అసన్ ఎఫెండ్ నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీలో లేకపోవడంతో రాజకీయంగా నిప్పు, ఉప్పులా ఉండే బీజేపీ, ఎంఐఎం మధ్యే అసలైన పోటీ సాగనుంది. వీరితోపాటు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈనెల 9వ తేదీ వరకు నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఉండగా ఈనెల 23వ తేదీన పోలింగ్ 25వ తేదీన కౌంటింగ్ జరగనున్నది. మొత్తం 110 మంది ఓటర్లు ఉండగా ఎంఐఎంకు 49, బీఆర్ఎస్‌కు 25, బీజేపీకి 22, కాంగ్రెస్‌కు 14 ఓట్లు ఉన్నాయి.

## న్యాయవాది దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు సర్కార్‌కి నోటీసులు




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సంచలనం సృష్టించిన న్యాయవాది గట్టు వామనరావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన రికార్డులను 3 వారాల్లో అందజేయాలని ఆదేశించింది. న్యాయవాద దంపతుల హత్య అంశంపై సీబీఐ విచారణ జరపాలని వామనరావు కుమారుడు గట్టు కిషన్ రావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై శుక్రవారం జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్ ధర్మాసం విచారణ జరిపింది. ఈ కేసుకు సంబంధించి రికార్డు అయిన వీడియోలులతో సహా అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్ పత్రాలు తమ ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. ఆ రికార్డులను పరిశీలించిన తర్వాత సీబీఐ విచారణ జరపాలా లేదా అన్న విషయాన్ని నిర్ణయిస్తామని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## స్థోమతకు మించి హామీలు..




హైదరాబాద్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఆర్థిక స్థోమతకు మించి హామీలు ఇచ్చి ఇప్పుడు వాటి అమలు కోసం భూములు అమ్మకానికి పెట్టడం ఏంటని, ఇదేం పాలనా.. అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొత్త కావొచ్చు కానీ కాంగ్రెస్ పార్టీ కొత్త కాదు. అలాంటప్పుడు అనాలోచితంగా హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చేందుకు ప్రభుత్వ భూములే కాకుండా యూనివర్సిటీ భూములు అమ్మాలనుకునే పిచ్చిప్రయత్నాలు చేయకూడదన్నారు. ప్రభుత్వ భూములు ఏ ప్రభుత్వం అమ్ముకోవాలనే ప్రతిపాదనలు పెట్టినా తాను వ్యతిరేకించానన్నారు. హామీలు ఇచ్చిననాడు వాటిని ఎలా అమలు చేస్తారని అడిగితే కడుపు కట్టుకుని అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు భూములు అమ్ముతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అప్పనంగా అడ్డగోలుగా అమ్ముకోవాలని చూస్తే తాము కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ కలిస్తే వారు తక్షణమై స్పందించారన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఏంచెప్పిందో తెలుసని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్ లో రూ.70 వేల కోట్లు ఖర్చుపెట్టలేకపోయామని ప్రభుత్వమే చెబుతోంది. 2025-26 సంవత్సరానికి రూ.3 లక్షల 4 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా రివైస్డ్ ఎస్టిమేషన్ లో పూర్తిగా ఖర్చు పెట్టలేని నిస్సాహాయతకు రాష్ట్ర ప్రభుత్వం వస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర మంత్రులమంతా ప్రయత్నం చేస్తున్నామని ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు.

## శ్రీరామనవమి తర్వాత ప్రజలకు మరో శుభవార్త

మొదటి పేజీ తరువాయి



పేర్కొన్నారు. రైతుల విషయంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో తరుగు పెడితే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి మిల్లర్లకు వార్నింగ్ ఇచ్చారు. రైతులకు ఇప్పటివరకు రూ.20,609 కోట్లు రుణమాఫీ చేశామని, రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

## మైనర్లు కారు నడుపుతూ పట్టుబడితే రిజిస్ట్రేషన్ రద్దు

మొదటి పేజీ తరువాయి

కేసులతో పాటు మైనర్ డ్రైవింగ్ కేసులు కూడా కారణమవుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి మైనర్ల డ్రైవింగ్ అంశంలో స్ట్రిక్ట్ రూల్స్ అమల్లోకి రానున్నట్లు ప్రకటించారు పోలీసులు. మైనర్లు కారు నడుపుతూ పట్టుబడితే వెహికల్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని ఈ మేరకు శనివారం నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు పోలీసులు. మోటార్ వెహికల్ యాక్ట్ 1988 ప్రకారం మైనర్లు మోటార్ వాహనాలు నడపడం నిషేధమని ఒకవేళ మోటార్ వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడితే, పేరెంట్స్, గార్డియన్స్ వెహికల్ ఓనర్ కూడా చట్టబద్ధంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని కఠినమైన శిక్షలను ఎదుర్కొంటారని తెలిపారు పోలీసులు. మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 199%ూ% ప్రకారం, మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే, వెహికల్ రిజిస్ట్రేషన్ 12 నెలల పాటు రద్దు చేయబడుతుందని తల్లిదండ్రులు లేదా వాహన యజమానికి జరిమానా లేదా జైలు శిక్ష విధించబడుతుందని మైనర్ 25 సంవత్సరాల వయస్సు వరకు లెర్నర్స్, డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అర్హత కోల్పోతారని తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యత వహించి తమ పిల్లలు వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని ఈ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు.

## దేశం గర్వించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి

**విశ్వ భారతి హై స్కూల్ 30వ వార్షిక వేడుకల్లో పాల్గొన్న**

**మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి**






ఆత్మకూరు ఏప్రిల్ 04 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక విశ్వ భారతి హై స్కూల్ 30 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వభారతి హైస్కూల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని దేశం గర్వించే స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం ఎన్సిసి పూర్తిచేసిన పాఠశాల విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుకరించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు నాటక ప్రదర్శన లు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కళ్ళు గీత కార్మిక విభాగా అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య, కరస్పాండెంట్ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా, రాయచూర్ పరమేశ్వర్,తులసిరాజు యాదవ్,నల్గొండ శ్రీనివాసులు, గంగాధర్ గౌడ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**





వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశం షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని దేశంలో ఎక్కడలేని విధంగా రేషన్ షాపుల ద్వారా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించాలని లక్ష్యాన్ని తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పట్టణ కేంద్రంలోని కన్యక పరమేశ్వర స్వామి ఆలయంలో నూతన శ్రీ పంచముఖి శ్రీ ఆంజనేయ నాగదేవత శ్రీ సత్యనారాయణ స్వామి శిఖర ప్రతిష్ట మహోత్సవలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు.

**రైతు పండించిన ప్రతి గింజలు కొంటాం**

**రైతులు ఎవరు అధైర్య పడవద్దు**

పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోల కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా, రాయచూర్ పరమేశ్, తులసిరాజు యాదవ్, నల్గొండ శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్లోనే పేరు చివర ముదిరాజ్ అని నామకరణం చేయాలి

**ఈ ఆచారం ప్రతి ముదిరాజ్ పాటించాలి**

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



ములుగు, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): పుట్టిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయాలని ఈ ఆచారాన్ని ప్రతి ముదిరాజ్ పాటించాలని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.

ఇటీవల కాలంలో మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమా నరేష్ లావణ్య దంపతులకు, ములుగు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ ల ద్వారా తెలుసుకున్న మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ములుగు జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో ఈరోజు హాస్పిటల్ లో భూమా నరేష్ లావణ్య ముదిరాజ్, కుటుంబ సభ్యులను పలకరించి, బాబు ను ఎత్తుకుని పేరు పెట్టి, ఆ పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేసి, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని దీవించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలా పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయడం వలన మన బలం, బలగంతో పాటు ఐక్యతకు నాంది అవుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ముదిరాజ్ చేపట్టాలని అన్నారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ములుగు జిల్లా నుండే చేపట్టడం శుభ పరిణామం అని,ములుగు జిల్లాలో ముదిరాజ్ ల ఐక్యతకు కృషి చేస్తామని అన్నారు.అనంతరం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ లావణ్య దంపతులు మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, పోలుదాసరి రాము, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోక్ ముదిరాజ్, రాజేందర్, మల్లికార్జున్, పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం తెలంగాణ డిజిపి

**డా "జితేందర్ ఐపీఎస్**

**ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**





ఆత్మకూర్ ఏప్రిల్ 04 తీన్మార్ న్యూస్:- నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలంగాణ రాష్ట్ర డిజిపి డా" జితేందర్ ఐపీఎస్ అన్నారు.అమరచింత మండలం మస్తిపూర్ గ్రామంలో మస్తీపూర్ గ్రామస్తుడైన ఐజిపి రమేష్ రెడ్డి ఐపీఎస్ మరియు గ్రామస్తులు సహకారంతో సహకారం ఏర్పాటు చేసినతో సీసీ కెమెరాలను 46 అధునాతన సీసీ కెమెరాలను అమరచింత మండలం మస్తిపూరు గ్రామంలో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తెలంగాణ డిజిపి డా"జితేందర్ ఐపీఎస్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్,మల్టీజోన్ -2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్,జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్, వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి డా" జితేందర్ ఐపీఎస్ మాట్లాడుతూ.. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ డిజిపి డా జితేందర్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను డిజిపి కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, ఎక్కడ ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిసి కెమెరాలకు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల అమరచింత మస్తీపూర్ నుండి జిల్లా కమాండ్ కంట్రోల్ కు మరియు హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, వ్యాపారస్తులను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు వ్యాపారస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో మస్తీ పూర్ గ్రామంలోనే కాకుండా మక్తల్ నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని అమరచింత నుండి కాకుండా హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మస్తీపూర్ గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఐజి, రమేష్ రెడ్డి ఐపీఎస్ ని, గ్రామస్తులను డి జి పి అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్, మల్టీజోన్ -2 ఐజి, శ్రీ సత్యనారాయణ ఐపీఎస్, జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్, వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవనానికి భూమి పూజ



**జూరాల డ్యాం భద్రతకు సందర్శకులకు అందుబాటులోకి చెక్ పోస్ట్**

**తెలంగాణ డిజిపి: డా. జితేందర్ ఐపీఎస్**

ఆత్మకూర్ ఏప్రిల్ 04 తీన్మార్ న్యూస్:- అత్యాధునిక అంగులతో జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణంను త్వందరలో పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని డా. జితేందర్,ఐపీఎస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ తెలిపారు. జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణానికి ఈ రోజు డీజీపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏం.రమేష్, ఐపీఎస్., మల్టీ జోన్ -%××% ఐజిపి వి.సత్యనారాయణ, ఐపీఎస్, జోగులాంబ జోన్ - 7 , డి . ఐ.జి ఎల్. ఎస్. చౌహాన్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,తో కలిసి భూమి పూజ నిర్వహించి శంకు స్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం నూతనంగా నిర్మించే జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ ప్రదేశంలో మొక్కలు నాటారు.ఈ సందర్బంగా డిజిపి మాట్లాడుతూ అత్యాధునిక అంగులతో జూరాల పోలీస్ అవుట్ పోస్టు నూతన భవనాన్ని 1 కోటి 50 లక్షలతో నిర్మించడం జరుగుతుందని అందుకు సంబంధించి నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సత్వర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరచింత మండలం జూరాల పోలీస్ అవుట్ పోస్ట్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయమని అమరచింత మండల ప్రజల కల నెరవేర బోతుందని, పోలీస్ అవుట్ పోస్ట్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది కానీ నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని జూరాల పోలీస్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందని,

త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్.గుర్నాథ్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్ మల్టీజోన్ -2 ఐజి,సత్యనారాయణ ఐపీఎస్, జోగులాంబ జోన్ డిఐజి,ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్,వనపర్తి ఎస్పీ, రావుల గిరిధర్ ఐపీఎస్,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్ట్ దారమోని గిరీష్ పై దాడిని ఖండించిన మెపా తెలంగాణ

**దాడి చేసిన వారిని శిక్షించాలి**

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ డిమాండ్**



వరంగల్, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): చిత్రగుప్త ఛానల్ అధినేత, సీనియర్ జర్నలిస్టు దారమోని గిరీష్ ముదిరాజ్ పై దాడిని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) తీవ్రంగా ఖండిస్తుందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పుడు ఇప్పుడే సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతుందటంతో పాటు మీడియా రంగంలో రాణిస్తున్న ముదిరాజ్ బిడ్డలపై దాడులను మెపా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దారమోని గిరీష్ పై దాడిని ముదిరాజ్ సంఘాలతో పాటు వివిధ మీడియా సంస్థల్లోని జర్నలిస్టులు సైతం ఖండించాలని కోరారు.ఒక వ్యక్తి పై సుమారు 20 మందికి పైగా రెండుసార్లు దాడి చేయడం బాధాకరమన్నారు. గిరీష్ ముదిరాజ్ తోపాటు కుటుంబ సభ్యులపై సైతం దాడి చేసిన దుండగులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని ఈ సందర్భంగా పులి దేవేందర్ డిమాండ్ చేశారు. గిరీష్ కుటుంబానికి మెపా ఎల్లవేళలా అండగా ఉ ంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం దాడి చేసిన దుండగులను శిక్షించని పక్షంలో "మెపా" అన్ని జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## సన్న బియ్యం పథకాన్ని అవకతవకలు లేకుండా అమలు చేయాలి

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాటారం తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం 40 రూపాయలకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్ధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 277 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని ఇప్పటి వరకు 2276 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సుమారు 88 శాతం చౌక దుకాణాలకు తరలించామని తెలిపారు. మిగిలిన 277 మెట్రిక్ టన్నులు సుమారు 12 శాతం బియ్యాన్ని శనివారం వరకు రవాణా చేస్తామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి అన్ని మండలాలలో సన్న బియ్యం పంపిణీ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. గురువారం మంథని డివిజన్ పరిధిలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాటారంలో ప్రారంభించనున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల్లో, భూపాలపల్లి మున్సిపాల్టీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, తహసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా**

**నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి**

**సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**




ములుగు జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.

**జిల్లాలో 1702.096 మెట్రిక్ టన్నుల పంపిణీ**

జిల్లాలో మొత్తం 222 రేషన్ దుకాణాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మొత్తం 91563 రేషన్ కార్డులు ఉండగా, 257841 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 1702.096 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బియ్యం పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలి**

**విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి**

**జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్**



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మాపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు.

జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులకు మొబలైజ్ చేయాలి

**ఎంపిడిఓలను ఆదేశించినజిల్లా కలెక్టర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు. గురువారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి వారానికి సంబంధించి బుధ, శనివారం డిమాండ్ అందజేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని ఈ మూడు నెలల్లో 80 రోజుల పని దినాలు పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలి రేటు 300 నుండి 307 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు వేజ్ రేట్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పనులు పర్యవేక్షణ చేయాలని, కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి ఉదయం 6 నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల 6 గంటల వరకు చేపించాలని సూచించారు. పనులు జరిగే ప్రదేశాల్లో తగు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 50 శాతం మహిళా సంఘాలకు కేటాయించాలని, మహిళా సంఘాల జాబితా తయారు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎంపిక చేసిన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా మహిళలకు కమిషన్ వస్తుందని తద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ఆ కమిషన్ దోహదపడుతుందని తెలిపారు. చేయూత (వృద్ధాప్య పింఛను) పొందుతున్న వ్యక్తి భర్త లేదా భార్య మరణిస్తే వారిలో జీవించి ఉన్న ఒకరికి పింఛను మంజూరు చేయుటకు మున్సిపల్, మండల స్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. తప్పుడు మార్కింగ్ చేయొద్దని వాళ్లకు వచ్చేటువంటి చేయూత వృద్ధాప్య పింఛన్ల ఎంతో ఆసరా అవుతుందని, తక్షణమే పింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. పింఛన్లు పొందుతున్న జాబితా డిఆర్డీఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద ఆర్థిక సహాయం అందచేయుటకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్లు పొందిన దివ్యాంగులు సదరం నుండి యుడిఐకి మార్చుటకు దివ్యాంగులకు అవగాహన కల్పించి యుడిఐకి మారే విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూన్ 2 వ తేదీ నుండి యూనిఫామ్స్ పంపిణీ చేయాల్సి ఉన్నందున మండల స్థాయిలో యూనిఫామ్స్ కుట్టడానికి స్వయం సహాయక మహిళా సంఘాలను ఎంపిక చేయాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిన తదుపరి మహిళా సంఘాలకు ఇతర కుట్టు పనుల అవకాశాలు కల్పించాలని తెలిపారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలో మహిళా స్వయం సహాయ సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళ సంఘాల సభ్యులకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో 267 పాఠశాలల్లో 4 అంశాలలో 940 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 381 పనులు పూర్తయ్యాయని 559 పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేసేందుకు ఈ నెల 11వ తేదీ వరకు అన్ని బిల్లులు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బిల్లులు చెల్లింపు కోసం కార్యాలయాలకు వస్తున్నారని సంవత్సరం నుంచి ఎందుకు పెండిగ్ ఉంచారని పిఆర్, గిరిజన ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం డివిజన్ లో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక అందజేయాలని సూచించారు. మంజూరైన ఇండ్ల పనులు చేపట్టేందుకు తక్షణమే మార్కింగ్ చేయాలని ఆదేశించారు. మండల వారీగా మంజూరైన ఇండ్లు ప్రగతి వివరాలను ఎంపీడీఓలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు అమలును వేగవంతం చేయాలని నిర్లక్ష్యం వహించొద్దని ఆయన సూచించారు. నూతన రేషన్ కార్డులు జారీ కొరకు మీ సేవా, ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన ప్రతి దరఖాస్తు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు జత చేసేందుకు వచ్చిన దరఖాస్తులను సైతం విచారణ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్సీయూలో ఘటనపై హరిత హొటల్ నందు చర్చ

**పాల్గొన్న మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం గత వారం రోజుల నుండి రాష్ట్రంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) లో హైదరాబాద్ కు ఊపిరి అందిస్తున్న అడవిని, అడవి జంతువులను, వృక్షాలను, నీటి కుంటలను చట్టవిరుద్ధంగా 400 ఎకరాలను రాత్రికి రాత్రి నాశనం చేయడం దారుణం అని పలువురు పర్యావరణవేత్తలు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబందించిన 400 ఎకరాల అడవి విధ్వంసం గూర్చి ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నక్కలగుట్టలోని హరిత హొటల్ నందు చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జీవులను ఛిద్రం చేస్తూ, చెట్లను, జీవుల ఆవాసాలను, నీటి వనరులను, పర్యావరణ చట్టాలను, అటవీ చట్టాలను తుంగలో తొక్కి కోర్టు ఆదేశాలను సైతం ఉల్లంఘిస్తూ అక్కడి జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపైన చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక బాధ్యతతో జీవ వైవిధ్య పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపైన, ఇతరులపైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. తాను పర్యావరణ పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నానని తెలిపారు. పర్యావరణ వేత్త పిట్టల రవిబాబు మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై రాష్ట్రప్రభుత్వం ఎన్నో సంవత్సరాల వయసు కలిగిన చెట్లను పీకివేస్తూ జింకలను, మనుబోతులను, స్వాంప్ డీర్స్ ను, నక్కలను, తోడేళ్లను, వివిధ రకాల పక్షులను, షెడ్యూల్ 1,2,3,4, జాబితాలో గలిగిన జీవులను, నక్షత్ర తాబేళ్లను, ఉడుములను, పాములను, తొండలను జీవ వైవిధ్యం పరంగా ప్రాధాన్యత కలిగిన వివిధ రకాల జీవులను , నాశనం అత్యంత దారుణం అన్నారు. పర్యావరణవేత్త రతన్ సింగ్ మాట్లాడుతూ నీరు, భూమి, ఖనిజాలు, చెట్లు వంటివి పరిమిత వనరులు కాబట్టి వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగించాలన్నారు. సహజ వనరుల సంపద నశిస్తే రాబోయే తరాలకు మనుగడ సాగించడం ఒక సవాల్ గా మారుతుందని హితవు పలికారు. భూమి ఆరోగ్యంగా ఉండాలంటే, అడవులను సంరక్షించుకోవాలని , ఊపిరితిత్తులు దెబ్బతింటే శరీరానికి ఎలా నష్టం కలుగుతుందో, అదే విధంగా అడవులు నాశనం అయితే వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం, నీటి కొరత వంటి సమస్యలు ఏర్పడతాయని చెప్పారు. మాజీ మేయర్ టి రాజేశ్వరరావు మాట్లాడుతూ మనిషి తన అస్తిత్వం కోసం ప్రకృతిని నాశనం చేయడం దారుణం అన్నారు.

400 ఎకరాలల్లో అడగని విధ్వంసం చేయడం ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయమే అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పౌర సమాజం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్యావరణవేత్త నిఖిత, అరవింద్ ఆర్య, పరికిపండ్ల వేణు, శ్యామ్, కమలాకర్ స్వామి, విద్యార్థి నాయకులు శరత్,రాకేష్ యాదవ్, బైరపాక ప్రశాంత్, శ్రీకాంత్ చారి, వీరస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని, ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్


మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



మైక్రో యాక్షన్ ప్లాన్ అవగాహన సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సూపర్వైజర్స్, స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు టీకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పుట్టిన దగ్గర నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలకి ఈనెల ఏడవ తేదీ నుండి కంటి పరీక్షలు చేయబడునని దీనిని ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ మురారి టీకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్,సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్స్ శారదా, గీత సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సూచించారు. శుక్రవారం, జిల్లా కేంద్రంలోని పురపాలిక కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణపై ఆకస్మిక తనిఖీ చేసి, సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలించాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు ముందుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సంబంధిత భూములను గుర్తించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

**ఇప్పటికే వేయి కార్డులు జారీ అయినట్లు సమాచారం**

**ట్రంప్ విధానాలతో హెచ్-1 వీసాదారుల్లో భయం**

**దేశం విడిచి వచ్చేందుకు వెనుకంజ**




వాషింగ్టన్, ఏప్రిల్ 4: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడ యిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు- తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థ్యం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది. అమెరికా పౌరులు మినహా, మిగతా అందరూ అక్రమ వలసదారులే అన్న భావన అక్కడ నెలకొని ఉందని భారతీయ వలసదారులు చెబుతున్నారు. దీంతో తాము ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలన్నీ వెంట తీసుకెళ్తున్నామని చెప్పారు.

## రూ.500, రూ.10 నోట్లకు సంబంధించి కీలక అప్‌డేట్..




దేశానికి కొత్త ఆర్‌బీఐ గవర్నర్ వచ్చినప్పటి నుంచి కొత్త కొత్త అప్‌డేట్స్ వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆర్థిక వ్యవస్థకు సంబంధించి సానుకూల వార్త వెలుగులోకి వచ్చింది. ద్రవ్యోల్బణం తగ్గిందని, దీంతో పాటు వడ్డీ రేట్ల తగ్గింపు ప్రక్రియ కూడా ప్రారంభమైందన్నారు. మరోవైపు 10 రూపాయలు, 500 రూపాయల నోట్లకు సంబంధించి RBI గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కూడిన రూ.10, రూ.500 నోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం తెలిపింది.

**చట్టబద్ధంగా చెలామణి..**

ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ. 10, రూ. 500 నోట్లను పోలి ఉంటుందని సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త నోట్లను జారీ చేసినప్పటికీ, రిజర్వ్ బ్యాంక్ గతంలో జారీ చేసిన రూ.10, రూ.500 డినామినేషన్లలోని అన్ని (పాత) నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయి. గవర్నర్ మల్హోత్రా సంతకంతో కూడిన రూ.100, రూ.200 నోట్లను కూడా విడుదల చేస్తున్నట్లు ఆర్‌బీఐ గత నెలలో ప్రకటించింది. మల్హోత్రా డిసెంబర్ 2024లో RBI గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆరు సంవత్సరాలు గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ స్థానంలో ఆయన నియమితులయ్యారు.

**9న రెపో రేటు ప్రకటన..**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఏప్రిల్ 7 నుంచి మొదలు కానుంది. ఏప్రిల్ 9న ఆర్‌బీఐ గవర్నర్ పాలసీ రేటును ప్రకటిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది మొదటి సమావేశం కాబట్టి, దీనిని చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ సమావేశంలో రెపో రేటులో 0.25% కోత చూడవచ్చు. ఇదే జరిగితే రెపో రేటు వరుసగా రెండోసారి తగ్గుతుంది. ఆ తర్వాత రెపో రేట్లు 6 శాతానికి తగ్గుతాయి. ఈ నిర్ణయం ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇస్తుంది. ఫిబ్రవరిలో, ఆర్‌బీఐ గవర్నర్ 0.25 శాతం కోతను ప్రకటించారు.

## 5 రోజుల పెరుగుదలకు బ్రేక్.. భారీగా తగ్గిన గోల్డ్ ధర..



పసిడి ప్రియులకు అదిరి పోయే వార్త వచ్చేసింది. భారత బులియన్ మార్కెట్‌లో గత ఐదు రోజులుగా భారీగా పెరిగిన ధరలకు శుక్రవారం (ఏప్రిల్ 4న) బ్రేక్ పడింది. ఈ క్రమంలో శుక్రవారం బంగారం ధరలు 10 గ్రాములకు రూ.1,350 తగ్గి రూ.93,000కి చేరుకున్నాయి. ఇది ఒక కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. అంతకుముందు గురువారం (ఏప్రిల్ 3) 99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.200 పెరిగి రూ.94,350కి చేరుకుంది.

**వెండి ధరలు కూడా పడిపోవడం**

గోల్డ్ ధరల తగ్గుదలతో పాటు, వెండి ధరలు కూడా గణనీయంగా పడిపోయాయి. వెండి ధర కిలోకు రూ.5,000 తగ్గి రూ.95,500కి చేరుకుంది. ఇది గత 4 నెలల్లో జరిగే అతిపెద్ద పతనంగా భావించవచ్చు. గత ట్రేడింగ్ సెషన్‌లో, వెండి ధర రూ.1,00,500 వద్ద ముగిసింది.

**కారణమిదేనా..**

ఇది ప్రధానంగా గ్లోబల్ మార్కెట్‌లో మారుతున్న పరిస్థితుల కారణంగా జరిగిందని నిపుణులు చెబుతున్నారు. దీంతోపాటు అమెరికా దిగుమతులపై చైనా 34 శాతం సుంకాలు విధిస్తామని చెప్పడం కూడా ఓ కారణమని అంటున్నారు. మరోవైపు మారిన ప్రజల ఆర్థిక మార్పులు, వృద్ధి అవకాశాలపై మారిన ధోరణుల వల్ల ట్రేడింగ్ సెంటిమెంట్ బలహీనంగా మారిందని తెలుస్తోంది. ఈ క్రమంలో మార్కెట్ పడిపోయినప్పుడు మంచి లాభాలు రావచ్చని, కానీ, భవిష్యత్తులో మరింత పెరుగుదల కంటే, రేట్లు పడిపోయినా ఆశ్చర్యం లేదని నిపుణులు చెబుతున్నారు.

**అంతర్జాతీయ మార్కెట్ విశ్లేషణ**

గ్లోబల్ ఫ్రంట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు US $21.74 లేదా 0.70 శాతం తగ్గి US $3,093.60కి చేరుకుంది. ఈ మార్పు ట్రేడర్లను ఒక రకమైన అనిశ్చితి, జాగ్రత్తలను సూచిస్తుంది. అలాగే ఆసియా మార్కెట్లలో వెండి ధర కూడా 1.69 శాతం పడిపోయి 31.32 డాలర్లకు చేరుకుంది. ఈ క్రమంలో గోల్డ్, వెండి, ఇతర విలువైన లోహాల ధరలను మార్కెట్ సెంటిమెంట్లతో పాటు జాగ్రత్తగా పరిశీలించాలని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పతనాలు లేదా ప్రతికూల పరిస్థితులు వస్తే, బంగారం ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. కానీ డాలర్ బలహీనపడటం వంటి అంశాల కారణంగా పసిడి ధరలు తగ్గుముఖం పడతాయి.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగపరచుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ మరియు (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు %స్త్రశీఎఎంఅశీష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000/లు, మరియు పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000/-లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయ దృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి ఈ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్కు 90 శాతం సబ్సిడీ, 10% బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్కు 80% సబ్సిడీ 20% బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్కు 70% సబ్సిడీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు. కావున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఈ నెల 5న డా. బాబు జగజ్జివన్‌రామ్ జయంతి వేడుకలు

**జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమాధికారి**

జనగామ జిల్లా, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): ఏప్రిల్5వ తేదీన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమాధికారి డాక్టర్ బి.విక్రమ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్.అండ్.బి. అతిథి గృహం వద్ద శనివారం ఉదయం 10గంటలకు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరుగుతుందని, ఈ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సీతారామచంద్రుల కళ్యాణం మహోత్సవ విధులకు హాజరుకావాలి

**నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**





భద్రాచలం, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవమునకు వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 06వ తేదీ ఉదయం 06 గంటలకు తమ వీధులలో అందరూ హాజరు కావాలని నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవములకు విధులు కేటాయించబడిన లైజన్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు 06 వోతేదీ ఉదయం విధులలో చేరుకొని భక్తులు మరియు వీఐపీలు, వీవీఐపీలు వారి సెక్టార్లలో కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు. వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలని అన్నారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా 06 తేదీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, 07 వ తారీకు పట్టాభిషేకం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేయడానికి వస్తున్నందున, కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని, లైజన్ ఆఫీసర్ల పర్యవేక్షణ చాలా పగడ్బందీగా ఉండాలని, సెక్టరల్ అధికారులు మీ సిబ్బందిని అప్రమత్తం చేసి భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా చూడాలని తెలుపుతూ, శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న సిబ్బందికి ఆర్డిఓ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరిత మ్యాచ్‌లో లక్నో విజయం

## మార్ష్, మార్క్రమ్ రాణించడంతో

## 203 స్కోరు చేసిన లక్నో

## ఛేదనలో పోరాడి ఓడిన ముంబై

## సూర్య, నమన ధిర్ పోరాటం వృథా



గత మ్యాచ్ లో ఓడిన లక్నో సూపర్ జెయింట్స్ గాడిన పడింది. ముంబై ఇండియన్స్పై అద్భుతమైన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ లో విజయం లక్నోనే వరించింది. ముంబై తీవ్రంగా పోరాడినప్పటికీ నిరాశ తప్పలేదు. లక్నో వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్ లక్నో 12 పరుగుల తేడాతో గెలుపొందింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 రన్స్ చేసింది. ఓపెనర్లు మార్ష్ (60), మార్క్రమ్(53) హాఫ్ సెంచరీలతో రాణించగా.. ఆయుశ్ 30), 25(27) విలువైన రన్స్ జోడించడంతో లక్నోకు భారీ స్కోరు దక్కింది. ముంబై బౌలర్లలో హార్దిక్ పాండ్యా(5/36) సత్తాచాటాడు. అనంతరం ఛేదనలో ముంబై పోరాటం వృథా అయ్యింది. సూర్యకుమార్ (67) రాణించగా.. నమన్ ధీర్ (46). పాండ్యా(28) కీలక ఇన్నింగ్స్లు ఆడారు. చివరి వరకూ పోరాడిన ఆ జట్టు 191/5 స్కోరుకే పరిమితమైంది.

**ఆఖరి రెండు ఓవర్లలో..**

ఓపెనర్లు విల్ జాక్స్(5), రికెల్టన్(10) నిరాశపర్చడంతో ముంబైకి ఛేదనలో పేలవ ఆరంభమే దక్కింది. ఆ తర్వాత సూర్యకుమార్, నమన్ ధీర్ జట్టును గాడిలో పెట్టారు. ఇద్దరూ ధాటిగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. సూర్యతో పోలిస్తే నమన్ ధీర్ ఇంకాస్త దూకుడుగా ఆడాడు. ఈ జోడీ మూడో వికెట్కు 69 రన్స్ జోడించింది. ప్రమాదకరంగా మారిన ఈ జంటను దిగ్వేశ్ విడదీశాడు. నమన్ ధిర ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ క్రీజులో.సౌకర్యంగా కనిపించాడు. అయితే, మరో ఎండ్లో సూర్య మాత్రం రెచ్చిపోయాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేయ దంతోపాటు ముంబైని విజయం దిశగా నడిపించాడు. ముంబైకి 24 బంతుల్లో 52 రన్స్ కావాల్సి రావడంతో మ్యాచ్ లక్నోకు దూరమయ్యేలా కనిపించింది. కానీ, సూర్యను అవేశ్ ఖాన్ అవుట్ చేసి లక్నోకు ఊరటనిచ్చాడు. అయితే, హార్దిక్ పాండ్యా దూకుడుగా ఆడి ముంబైని తిరిగి పోటీలోకి తెచ్చాడు. 12 బంతుల్లో 29 రన్స్ చేయాల్సి రావడంతో ముంబైనే గెలిచేలా కనిపించింది. అయితే, చివరి రెండు ఓవర్లలో శార్దూల్ ఠాకూర్, అవేశ్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి లక్నోకు విజయాన్ని కట్టబెట్టారు.



లక్నో ఇన్నింగ్స్ మిచెల్ మార్ష్ రెచ్చిపోయాడు. ఓపెనర్ గా వచ్చిన అతను పవర్ ప్లేలో ముంబై బౌలర్లపై విరుచుకపడ్డాడు. 31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 60 రన్స్ చేశాడు. మార్ విధ్వంసంతో తొలి ఓవర్లలో 69 రన్స్ రావడంతో లక్నోకు అదిరి పోయే ఆరంభం దక్కింది. అయితే, 7వ ఓవర్లో మార్ష్ దూకుడుకు ముంబై యువ బౌలర్ విఘ్నేశ్ చెక్ పెట్టాడు. ఇక మరో ఓపెనర్ మార్క్రమ్ కూడా రాణించాడు. హాఫ్ సెంచరీతో మెరిశాడు. మార్ష్ క్రీజులో ఉన్నంత సేపు నిదానంగా ఆడిన అతను ఆ తర్వాత సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. మార్క్రమ్ తర్వాత ఆయుశ్ బదోని (30). డేవిడ్ మిల్లర్ (27) కాసేపే క్రీజులో ఉన్న ధాటిగా ఆడి విలువైన రన్స్ జోడించారు. దీంతో లక్నో 200 పరుగుల మార్కు దాటింది. లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ (2) మరోసారి దారుణంగా విఫలమయ్యాడు. పూరన్ (12) కూడా ఆరు బంతులే ఎదుర్కొని వికెట్ పారేసుకున్నాడు. వీరిద్దరూ పాండ్యా బౌలింగ్లో అవుటయ్యారు. ఈ మ్యాచ్లో పాండ్యా 5 వికెట్లతో చెలరేగాడు. పంత్, పూరన్లతోపాటు మిల్లర్. మార్క్రమ్, ఆకాశ్ దీప్ వికెట్లు తీశాడు.

## రేర్ టాలెంట్ బౌలర్ కమిందు మెండిస్

ఐపీఎల్లో గురువారం మ్యాచ్ లో అద్భుతం చోటు చేసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ అరంగేట్ర ఆటగాడు, కమిందు మెండిస్ జాదూ చేశాడు. శ్రీలంకకు చెందిన ఈ ఆల్ రౌండర్ కు విశేష ప్రతిభ ఉంది. రెండుచేతులతోనూ స్పిన్ వేయగల నైపుణ్యం అతని సొంతం. తాజాగా కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో తన మాయజాలాన్ని ప్రదర్శించాడు. అలాగే ఒక్క ఓవర్ వేసి అంగ్ క్రిష్ రఘువంశీ వికెట్ ను కూడా సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్లో ఎప్పటి నుంచో ఇలా రెండు చేతులతో వేస్తున్న కమిందు.. ఐపీఎల్లో మాత్రం తొలిసారి తన ఘనతను ప్రదర్శించాడు. ఇక ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన కమిందు.. లెఫ్ట్ హేండ్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కు కుడి చేతితోనూ, రఘువంశీకి ఎడమ చేతితోనూ బౌలింగ్ చేసి సానుకూల ఫలితాన్ని పొందాడు. ఇలా రెండు చేతులతోనూ బౌలింగ్ చేయడాన్ని అంబిడక్ట్రస్ బౌలింగ్ అని అంటారు. అయితే ఈమ్యాచ్ లో సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కేవలం ఒక్క ఓవర్ మాత్రమే కమిందుకు ఇవ్వడం విశేషం. ఇక కమిందు రెండు చేతులతోనూ బౌలింగ్ చేస్తున్న వీడియో తాజాగా వైరలైంది. ఇదేప్పుడు తాము చూడలేదని, కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు విపరీతంగా నెటిజన్లు చేస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో తన బ్యాటింగ్ ప్రతిభను కూడా కమిందు చాటుకున్నాడు. మూడు వికెట్లు పడటంతోనే ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే తను బ్యాటింగ్ కు వచ్చాడు. ఆ తర్వాత తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (19)తో 35 పరుగుల మంచి భాగస్వామ్యం ఏర్పాటు చేశాడు. ఇక కుదురుకున్నాక రెండు భారీ సిక్సర్లు కూడా బాదాడు. మొత్తానికి 20 బంతుల్లో 27 పరుగులు చేసిన కమిందు.. ఒక ఫోర్, రెండు సిక్సర్లును తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో తను ఔటయ్యాడు. ఆల్ రౌండర్ గా తనకు మంచి భవిష్యత్తు ఉందని అభిమానులు పేర్కొంటున్నారు. తనకు తరచూ తుదిజట్టులో చోటు కల్పించాలని సూచిస్తున్నారు. గత సీజన్ లో సంచనల బ్యాటింగ్ తో అల్లాడించిన సన్.. ఈ సీజన్ లో చతికిల పడుతోంది. తాజాగా వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1-29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంలో హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక తమ తర్వాతి మ్యాచ్ ను హైదరాబాద్ లో గుజరాత్ టైటాన్స్ తో ఆదివారం (ఈనెల 6న) సన్ ఆడబోతోంది.

## ఐపీఎల్‌కు ధోని ఎంతో విలువ తీసుకొచ్చాడు





### మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర

### భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్

వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్లో చాలా కాలం పాటు ఆధిపత్యం చెలాయించాడు. ఐపీఎల్లోని చాలా రికార్డులు ఇప్పటికీ క్రిస్ గేల్ పేరు మీద నమోద చేయబడ్డాయి. 2013లో పుణె వారియర్స్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే ఓ బ్యాటర్ చేసి అత్యధిక స్కోరు. క్రిస్ గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. భారత క్రికెట్ గురించి క్రిస్ గేల్ కు చాలా వరకు తెలుసు. ఈ క్రమంలో క్రిస్ గేల్ కొంత మంది భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని క్రేజ్ గురించి కూడా క్రిస్ గేల్ మాట్లాడాడు. ఐపీఎల్‌కు ఎంఎస్ ధోని ఎంతో విలువ తీసుకొచ్చాడని గేల్ చెప్పాడు. మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర అని అన్నాడు. వెస్టిండిస్ దిగ్గజం క్రిస్ గేల్ భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తూ ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. భారత క్రికెటర్ల రేటింగ్ ఇవ్వాల్సి వస్తే..” రుతురాజ్ గైక్వాడ్‌కు 7, యశస్వి జైస్వాల్‌కు 9, శుభ్‌మన్ గిల్‌కు 9 రేటింగ్ ఇస్తాను. సన్ రైజర్స్ హైదరాబాద్ కు అద్భుత ఆరంభాలు ఇచ్చిన అభిషేక్ శర్మకు 8 మార్కులు కేటాయిస్తా. కేఎల్ రాహుల్‌కు 8, సూర్యకుమార్ యాదవ్‌కు 9, హార్దిక్ పాండ్యాకు 7 మార్కులు ఇస్తాను. శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లకు చెరో 8 మార్కులు ఇస్తాను.”అని క్రిస్ గేల్ వెల్లడించాడు. ఇదిలా ఉండగా.. లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎంఎస్ ధోనికి క్రిస్ గేల్ మద్దతు ఇచ్చాడు. ఐపీఎల్‌కు ధోని చాలా ముఖ్యమని క్రిస్ గేల్ అభిప్రాయపడ్డాడు. ధోనితో ఐపీఎల్ కు విలువ పెరుగుతుందని.. అతడు ఎంతకాలం ఆడాలనుకుంటే అప్పటిదాకా కొనసాగించాలని అన్నాడు. ఐపీఎల్ నుంచి ధోని తప్పుకోవాలని ఎవరూ అనుకోవద్దన్నాడు. గొప్ప వ్యక్తిపై మనం అలా స్పందిస్తే అభిమానులకు తప్పుడు సందేశం వెళ్తుందన్నాడు. తన జట్టును ఛాంపియన్ గా నిలిపిన ధోని ఒక వేళ టోర్నీ నుంచి నిష్క్రమిస్తే సీఎస్కే కాదు.. టోర్నీకి కూడా ఇబ్బందికరమేనని క్రిస్ గేల్ అన్నాడు. ధోని లాంటి వ్యక్తికి మీరు అలాంటి సందేశం పంపకూడదని.. ఎందుకంటే ధోని ఐపీఎల్‌కు చాలా విలువను తీసుకొచ్చాడని క్రిస్ గేల్ పేర్కొన్నాడు. ఈ సీజన్ లో 9వ నంబర్ లో ధోనీ బ్యాటింగ్ కు రావడం గేల్ స్పందించాడు. ధోని ఎక్కడ ఆడినా అభిమానులు భారీగా వస్తారని.. ఇలాంటి వ్యక్తితో ఐపీఎల్ విలువ భారీగా పెరుగుతూనే ఉంటుందన్నాడు. ఇప్పటికీ ఎంఎస్ ధోని వికెట్ కీపింగ్ నైపుణ్యం అద్భుతమని చెప్పుకొచ్చాడు. ప్రతి ఒక్కరూ ధోని నైపుణ్యాలను చూడాలనుకుంటారని.. ధోని 11వ స్థానంలో వచ్చినా ఇబ్బందేం లేదన్నాడు. ధోనిని మైదానంలో చూసేందుకే ఫ్యాన్స్ స్టేడియాలకు వస్తారని.. ధోని వల్లే ప్రేక్షకులు సీఎస్కేకు మద్దతు ఇస్తారని క్రిస్ గేల్ చెప్పుకొచ్చాడు.

## చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను

### ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ



లఖ్‌నవూ జట్టు బౌలింగ్ కోచ్ జహీర్ ఖాన్‌తో ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో రోహిత్ సీరియస్‌గానే మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. ‘చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను. ఇప్పుడు నేను ఏమీ చేయాల్సిన అవసరం లేదు’ అని రోహిత్ జహీర్‌తో అన్నాడు. అయితే ఈ మాటలు ముంబయి మేనేజ్?మెంట్?ను ఉద్దేశించే అన్నాడని నెటిజన్లు భావిస్తున్నారు. కెప్టెన్?గా ఉన్నప్పుడు జట్టుకు చేయాల్సిందంతా చేసేశాడు. ఇప్పుడు తాను ఏం చేయాల్సిన అవసరం లేదని జహీర్?తో చెప్పాడని అభిప్రాయపడుతున్నారు. కెప్టెన్సీ బాధ్యతలు లేవు కాబట్టి బ్యాటింగ్ మాత్రమే తన పని అంటున్నాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే 2024 సీజన్?కుగానూ రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను ముంబయి మేనేజ్?మెంట్? కెప్టెన్?గా నియమించింది. అప్పుట్లో దీనిపై రోహిత్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో రోహిత్ ముంబయి జట్టును వీడతాడని ప్రచారం జరిగింది. కానీ, 2025 ఐపీఎల్?కు రోహిత్‌ను ముంబయి 16.30 కోట్లకు రిటైన్ చేసుకుంది.

## ఐపీఎల్ నుంచి వైదొలిగిన కగిసో రబాడా




గుజరాత్ టైటాన్స్ జట్టుకు చెందిన బౌలర్ కగిసో రబాడా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సౌతాఫ్రికా పేసర్ స్వదేశం వెళ్లిపోయాడు. ఈ మేరకు గుజరాత్ టైటాన్స్ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే రబాడ స్వదేశం నుంచి ఎప్పుడు తిరిగి వస్తాడో, జట్టుతో ఎప్పుడు చేరుతాడో మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఆడాడు రబాడా. ఈ రెండు మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై 1/41, ముంబయి ఇండియన్స్‌పై 1/42 బౌలింగ్ గణాంకాల్ని నమోదు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో రబాడకు అవకాశం రాలేదు. అతని స్థానంలో జట్టులోకొచ్చిన అర్షద్ ఖాన్ కీలకమైన విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు. రబాడ గైర్హాజరీలో జెరాల్డ్ కొయెట్జీ (దక్షిణాఫ్రికా) లేదా ఆల్ రౌండర్ కరీమ్ జన్నత్ (అఫ్గానిస్తాన్)ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే కివీస్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడాను గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ కెరీర్‌లో రబాడాకు మంచి రికార్డు ఉంది. ఆడిన 82 మ్యాచ్?ల్లో 22.29 యావరేజ్‌తో 119 వికెట్లు పడగొట్టాడు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ నాలుగో స్థానంలో ఉంది. మూడు మ్యాచ్?ల్లో రెండింట్లో గెలిచింది. మొదటిస్థానంలో పంజాబ్, రెండో ప్లేస్?లో ఢిల్లీ, ఆ తర్వాతి స్థానాల్లో ఆర్సీబీ, గుజరాత్, కేకేఆర్, ముంబయి ఇండియన్స్, లఖ్?నవూ, చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్ ఉన్నాయి. కాగా, గుజరాత్ టైటాన్స్ తన తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనుంది.

## రహానె, జైస్వాల్ మధ్య విభేదాలు నిజమేనా?

### గోవాలో జైస్వాల్ చేరడం సంచలనం!

యంగ్ టాలెంటెడ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ ముంబైని విడిచిపెట్టి తదుపరి డొమెస్టిక్ సీజన్ కోసం గోవాలో చేరడం సంచలనంగా మారింది. అతను గోవాకు ఎందుకు మారడని అభిమానులలో ఇప్పటికీ ఒక ప్రధాన చర్చనీయాంశంగా ఉంది. 25-26 సీజన్ నుండి ఎలైట్ గ్రూప్‌లో పోటీ పడే హక్కులను సంపాదించిన గోవా తరపున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి %చీూజ% కోసం జైస్వాల్ అభ్యర్థించాడు. గోవా తనకు కెప్టెన్సీ ఆఫర్ చేసినందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని జైస్వాల్ అన్నాడు. “గోవా నాకు కొత్త అవకాశాన్ని ఇచ్చింది, నాకు నాయకత్వ పాత్రను అందించింది.నా మొదటి లక్ష్యం భారతదేశానికి బాగా రాణించడమే, నేను జాతీయ డ్యూటీలో లేనప్పుడల్లా, గోవా తరపున ఆడుతూ డొమెస్టిక్ టోర్నమెంట్‌లో ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తాను” అని జైస్వాల్ పేర్కొన్నాడు. అయితే జైస్వాల్ ముంబై జట్టును వీడేందుకు మరో కారణం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలె రహానెతో జరిగిన గొడవే అందుకు కారణం అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌తో రంజీ ట్రోఫీ మ్యాచ్ సందర్భంగా జైస్వాల్ కెప్టెన్ రహానే కిట్‌ను తన్నాడని సమాచారం. ముంబై కోచ్ ఓంకార్ సాల్వి, కెప్టెన్ రహానే.. జైస్వాల్ నిబద్ధతను ప్రశ్నించడంతో, యువ ఓపెనర్ కోపంగా ఉన్నాడని తెలుస్తోంది. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, వెస్ట్ జోన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌పై పదేపదే స్లెడ్జింగ్ చేసినందుకు జైస్వాల్‌ను కెప్టెన్ రహానే బయటికి పంపించాడు. జైస్వాల్ సౌత్ జోన్ బ్యాట్స్‌మన్ రవితేజను స్లెడ్జింగ్ చేస్తుండగా, అంపైర్ పదే పదే హెచ్చరించినప్పటికీ, జైస్వాల్ ఆగలేదు.అతను లైన్ దాటుతున్నానని భావించిన రహానే.. జైస్వాల్‌ను గ్రౌండ్ వదిలి బయటికి వెళ్లాలని ఆదేశించాడు. ఈ విషయంలో రహానెపై జైస్వాల్ కోపం పెంచుకున్నట్లు తెలుస్తోంది.



## జాన్వీ థై థండర్ షో

అందాలను బోల్డ్ గా ఎలివేట్ చేయడంలో జాన్వీ కపూర్ తర్వాతే. చిట్టి పొట్టి నిక్కర్లు.. బికినీలు.. మోనోకినీలు.. స్విమ్ సూట్లలో చెలరేగడంలో జాన్వీని కొట్టేవాళ్లే లేరు. బీచ్ బికినీ సెలబ్రేషన్స్ తో.. నిరంతరం ఈ బ్యూటీ యువతరంలో హాట్ టాపిక్. కొన్నేళ్లుగా తనదైన అందం, ఆకర్షణ, అద్భుత నట ప్రతిభతో అలరిస్తున్నా, ఫ్యాషన్ సెన్స్ పరంగా అసాధారణ ప్రయోగాలతో జాన్వీ యువతరం హృదయాలను కొల్లగొడుతోంది. సోషల్ మీడియాల్లో కపూర్ గాళ్ అన్ లిమిటెడ్ ట్రీట్ కి యూత్ ఫిదా అవుతోంది. ఇన్ స్టా వేదికగా జాన్వీ ఘాటైన ఫోటోషూట్లతో చెలరేగుతోంది. తాజాగా జాన్వీ థై థండర్ షో హాలి టాపిగ్గా మారింది. అద్భుతమైన సిల్వర్ లైనింగ్ ఫ్రాక్‌లో యువనటి థై అందాలను ప్రదర్శించిన తీరు మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ నుంచి కొన్ని ఫోటోలను యూత్ వైరల్ గా షేర్ చేస్తూ కామెంట్లు చేస్తున్నారు. వాట్సాపుల్లోను ఇవి వైరల్ గా మారుతున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే... జాన్వీ ప్రస్తుతం సౌత్ పై శ్రద్ధ పెడుతోంది. ఇక్కడ ఆరంగేట్రమే ఎన్టీఆర్ లాంటి అగ్ర హీరో సరసన దేవర లాంటి పాన్ ఇండియా హిట్ చిత్రంలో నటించిన జాన్వీ తదుపరి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు దర్శకత్వంలోని 'పెద్ది'(ఆర్.సి 16)లో నటిస్తోంది. ఈ మూవీపైనా భారీ అంచనాలున్నాయి. అటు బాలీవుడ్ లోను జాన్వీ రెండు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. సన్నీ సంస్కారి కి తులి కుమారి, పరమ్ సుందరి అనే చిత్రాలలో నటిస్తోంది.

## బేబీ ఆ బ్యాడ్ సెంటిమెంట్‌ను బ్రేక్ చేసేనా?

యూట్యూబ్ ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయిన వైష్ణవి చైతన్య 2018లో మొదటి సారి రవితేజ హీరోగా నటించిన టచ్ చేసి చూడు సినిమాలో చిన్న పాత్రలో నటించి వెండి తెరపై కనిపించింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించింది. అయితే సోలో హీరోయిన్‌గా 2023లో అవకాశం దక్కించుకుంది. 'బేబీ' సినిమాతో హీరోయిన్‌గా వైష్ణవి చైతన్యకు మంచి గుర్తింపు దక్కింది. అందంతో పాటు నటనతోనూ మంచి మార్కులు దక్కించుకుంది. దాంతో బేబీ సినిమా తర్వాత ఇబ్బడి ముబ్బడిగా ఆఫర్లు వచ్చాయి. కానీ వైష్ణవి ఆచితూచి ఎంపిక చేసుకుంది. బేబీ తర్వాత దిల్ రాజు బ్యానర్‌లో 'లవ్ మీ' సినిమాలో నటించింది. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'లవ్ మీ' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేదు. పైగా ఆ సినిమాలోని వైష్ణవి చైతన్య పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత దక్కలేదు. దాంతో వైష్ణవి చైతన్యను ఇంకా 'బేబీ' హీరోయిన్‌గానే ప్రేక్షకులు, ఇండస్ట్రీ వర్గాల వారు గుర్తిస్తున్నారు. ఆమె గురించి మాట్లాడుకోవాలి అన్నా బేబీ సినిమా గురించి ప్రస్తావించి మాట్లాడుకునే పరిస్థితి. లవ్ మీ సినిమా తర్వాత సిద్దు జొన్నలగడ్డ హీరోగా రూపొందుతున్న 'జాక్' సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెల్సిందే. జాక్ విడుదలకు సిద్ధం అయింది. ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న 'జాక్' సినిమా ఫలితంపై వైష్ణవి చైతన్య చాలా నమ్మకంగా ఉంది. అందుకే కొత్త సినిమాలకు సైన్ చేయడానికి జాక్ సినిమా ఫలితం తర్వాత అంటూ వాయిదా వేస్తుందట. జాక్ ఫలితంతో టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తాయని వైష్ణవి చైతన్య ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు అమ్మాయిలు అతి తక్కువ మంది టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌గా ఉన్నారు. కొందరు తెలుగు మూలాలు ఉన్న వారు, బయట పుట్టి పెరిగిన వారికి టాలీవుడ్‌లో స్టార్స్ సరసన నటించే అవకాశాలు దక్కాయి. కానీ తెలుగు అమ్మాయి అని పక్కాగా ముద్ర ఉన్న వారికి అవకాశాలు దక్కినట్లు ఈ మధ్య కాలంలో భూతద్దం పెట్టి వెతికినా లభించే పరిస్థితి లేదు.





## మతులు పోగొడుతున్న 'దంగల్' బ్యూటీ

ఫాతిమా సనా షేక్ పరిచయం అవసరం లేదు. -దంగల్ బ్యూటీగా సుపరిచితురాలైన ఈ భామ ఇటీవల వరుస ఫోటోషూట్లతో అభిమానుల్లో హాట్ టాపిగ్గా మారుతోంది. తాజాగా ఫాతిమా బ్లాక్ కలర్ డిజైనర్ దుస్తుల్లో కనిపించింది. ఫోన్ లో సెల్ఫీలు దిగి వాటిని ఇన్ స్టాలో షేర్ చేయడంతో వైరల్ గా మారుతోంది. ఈ భామ ఆల్ బ్లాక్ లుక్ లో మతులు చెడగొడుతోందంటూ ప్రశంసిస్తున్నారు. అమీర్ ఖాన్ దంగల్ చిత్రంతో ఫాతిమా సనా షేక్ నటిగా కెరీర్ ప్రారంభించింది. అమీర్ సరసన అవకాశం అందుకుని ఆ తర్వాత అతడితోనే ప్రేమలో పడడంపైనా అభిమానుల్లో చర్చ సాగింది. దంగల్ విడుదలై ఎనిమిదేళ్లయినా కానీ, ఇంకా ఫాతిమా సనా షేక్ కెరీర్ కి బ్రేక్ రాలేదు. 2024 డిసెంబర్ 23 నాటికి దంగల్ ఎనిమిదేళ్ల మైలురాయిని అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా ప్రేక్షకులకు అద్భుతమైన ప్రతిభను పరిచయం చేసింది. ఇందులో ఒక కీలక పాత్ర పోషించిన ఫాతిమా సనా షేక్ పేరు మార్మోగింది. ఫాతిమా సనా షేక్ దంగల్ లో నిజజీవిత అథ్లెట్ గీతా ఫోగట్ పాత్రలో నటించింది. రెజ్లింగ్ ఛాంపియన్ గీతా ఫోగట్ పాత్రలో నటించిన ఫాతిమ ప్రశంసలను పొందింది. ఫాతిమా ఇటీవల సామ్ బహదూర్ లో ఇందిరా గాంధీ పాత్రలో నటించింది. ధక్ ధక్ చిత్రంలోను తన పాత్రకు మంచి గుర్తింపు దక్కింది.



## సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ

స్టార్ హీరో ఆర్. మాధవన్ ప్రధాన పాత్రలో ఫేమస్ సైంటిస్ట్, ఇంజనీర్ గోపాలస్వామి దొరైస్వామి నాయుడు బయోపిక్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ కూతురు శివానీ రాజశేఖర్ ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జూన్ నుంచి శివానీ రాజశేఖర్ జీడీ నాయుడు మూవీ షూటింగ్ లో పాల్గొననున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మాధవన్ తో కలిసి శివానీ స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. శివానీ గత సినిమాలను చూసిన దర్శకనిర్మాతలు ఈ పాత్రకు శివానీ అయితేనే న్యాయం చేస్తుందని భావించి ఆమెను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. జీడీ నాయుడు బయోపిక్ లో శివానీ పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ఆమె కెరీర్లోనే ఈ సినిమా ఓ మైల్ స్టోన్ గా నిలుస్తుందని చెప్తున్నారు.ఎవడైతే నాకేంటి, సత్యమేవ జయతే, కల్కి సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన శివానీ తర్వాత 2 స్టేట్స్ మూవీతో హీరోయిన్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాల్లో నటించి మెప్పించిన శివానీ ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో మంచి ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమాకు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహించనున్నారు. ఇక గోపాలస్వామి దొరస్వామి నాయుడు కోయంబత్తూర్ లోని రైతు కుటుంబంలో పుట్టారు. ఆయన పెద్దగా చదువుకోకపోయినా ప్రయోగాలపై ఉన్న ఇంట్రెస్ట్ తో పలు రంగాల్లో తన సత్తా చాటి ఎన్నో గొప్ప ఆవిష్కరణలు చేశారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463